విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 01 మే 2025

# ఆర్డీటీ సమస్య పరిష్కారం కోసం సత్యకుమార్ కృషి

- కేంద్ర హోం శాఖ మంత్రికి గతంలో లేఖలు రాసిన మంత్రివర్యులు
- సత్య కుమార్ గారి కృషితో ఆర్డీటీకి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు



ధర్మవరం, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. ఎఫ్.సీ.ఆర్.ఏ కోసం ఆర్డీటీ తాజాగా దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు సత్య కుమార్ గారు తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పునరుద్ధరించి ఆర్డీటీ సేవలను కొనసాగేలా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ గారికి గతంలో (12/08/24) లేఖలు రాశారు. అప్పటినుండి ఆర్డీటి సేవల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో సత్యకుమార్ గారు అనునిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను గతంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారి వద్దకు తీసుకెళ్లిన సంగతి కూడా మంత్రిగారు గుర్తుకు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3891 గ్రామాల్లోని 4.50 లక్షల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతోపాటు , కరువు కారణంగా అల్లాడుతున్న ప్రజలకు ఆర్డిటి సంస్థ ఉచిత గృహాలు నిర్మించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, నీటి వనరుల కోసం చెక్ డ్యాములు నిర్మించడం, అధునాతన సేవలతో వైద్యం అందించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించడం , పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా 5 వేలకు పైగా ఇళ్ళను , స్వచ్ఛభారత్ లో భాగంగా 40,000 మరుగుదొడ్లను పేదల కోసం నిర్మిస్తోందని, అయితే ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడంతో ఆర్డీటీ సంస్థ సేవలకు ఆటంకం కలుగుతున్నాయని , దీని కారణంగా పలు సేవా కార్యక్రమాలు రద్దయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆయన చెప్పారు. కుల మతాలు , రాజకీయాలకతీతంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్ డి టి చేపడుతున్న కార్యక్రమాలకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా మంత్రిగారు కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు ఇంటెలిజెన్స్ వర్గాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల విషయంలో అభ్యంతరాలు తెలియజేయడంతో ఆర్డీటీ సంస్థ రెన్యువల్ విషయంలో కూడా సమస్య ఏర్పడిందని, అయితే ఆర్డీటీ సంస్థ కొత్తగా ఎఫ్.సీ.ఆర్.ఏ కు దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రిగారు తెలిపారు

## ఇంటర్ నేషనల్ బెస్ట్ లీడర్షిప్ అవార్డు అందుకొన్న డాక్టర్.యమ్.డి. నాగభూషణం






అనంతపురం, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
విశాఖపట్నం లో ని ప్రెస్ క్లబ్ హాల్ నందు ఇంటర్ నేషనల్ సోషల్ అవార్డ్స్ ని ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నం లో మొదటి సారిగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి మరియు ఒరిస్సా కర్ణాటక నుండి అవార్డ్స్ గ్రహీతలు పెద్ద ఎ త్తు న పాలుగోన్నారు ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా వాసి ఐనా డాక్టర్.యమ్.డి నాగభూషణం ఇంటర్ నేషనల్ బెస్ట్ లీడర్ షిప్ అవార్డ్ అందుకొన్న యమ్.డి.నాగభూషణం మాట్లాడుతూ నా జీవితంలో లో ఇంత పెద్ద అవార్డు రావడం గర్వాంగా వుంది అని ఈ అవార్డు తో సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగింది అని నేను గతం లో జె.యన్.టి.యు లో ఉద్యోగులకి పలు సేవ కార్యక్రమాలు పదవులు నిర్వహించడం ప్రస్తుతంఆర్.ఈ.యఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ను నాన్ టీచింగ్ భోదనేతర ఉద్యగుల ప్రెసిడెంట్ గాను, స్పోర్ట్స్ %డ%కల్చరల్ సెక్రటరీ గాను, అల్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాను మరియు అల్ ఇండియా యూనివర్సిటీ నేషనల్ ఎక్సగిటివ్ యన్ ఈ సి మెంబెర్ గా వర్క్ చేశాను పలువురు ఉద్యగులకి ఇరువై సంవత్సరాలనుండి సేవలు చేశాను యమ్.డి.నాగభూషణం తెలిపారు ఈ సందర్భంగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పలువురు నాయకులు డాక్టర్.రామచంద్ర రాష్ట్ర అధ్యక్షులు వల్లగొండ రామకృష్ణ, ముత్యాలు రాజ్ జిల్లా అధ్యక్షులు, బోయ ఉమశంకర్ జిల్లా ఆర్గనైజయింగ్ సెక్రటరీ హర్ష వ్యక్తం చేసారు

# సహ చట్టానికి పోలీసులు.. తూట్లు

## చోద్యం చూస్తున్న సహచ చైర్మన్/ కలెక్టర్

ఉరవకొండ, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
ఉరవకొండ పోలీసులు సహ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని సహా దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. సహ చట్టాన్ని ఎంతో పారదర్శకంగా, జవాబుదారీతనంగా అమలు చేయాలి. సహా దరఖాస్తుదారునికి కోరిన సమాచారం నిర్ణీత గడువులోగా(30) రోజుల్లో అందజేయాలి. అట్లు అందజేయకుండా ఆయా శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారు అనే భావనలు దరఖాస్తుదారుల్లో సర్వత్రా వెళ్ళు వెత్తుతున్నాయి.. ఆయా శాఖల అధికారులతో నెలవారీగా సమీక్షలు నిర్వహించాల్సిన సహ చట్టం చైర్మన్ కలెక్టర్ చోద్యం చూస్తున్నారంటూ దరఖాస్తుదారుడు ఆందోళన వ్యక్తం చేశారు.


Public Information Officer / Addl. Supdt. of Police (Admn.) District Police Office, Ananthapuramu.

Encl : As above.

To
The PIO-I.e. Inspector of Police, Uravakonda Urban PS (By R.P.)
Copy to Sri M.Sreenivasulu, D.No.10-5-228, Uravakonda-515812. (By. R.P)
Copy f.w.c. to Dir.Genl. of Police, A.P., Mangalagiri for favor of information.

2025/4/30 21:25

– ఉరవకొండ పట్టణానికి చెందిన మాలపాటి శ్రీనివాసులు అనే సహ దరఖాస్తుదారు రాష్ట్ర డిజిపి ని ఐదు అంశాలతో కూడిన ఉరవకొండ పోలీస్ స్టేషన్ సమాచారం తేదీ10-2-25 నాడు కోరారు.
– పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న అప్పటి ఎస్సై వెంకట స్వామి హయాంలో జరిగిన 25 నేర సంఘటనలు పై, లక్షలాది రూపాయల చోరీలు ఆస్తులు వాహనాలు తదితర ఘటనలపై ఇచ్చిన ఫిర్యాదు పై తీసుకున్న శాఖపరమైన వివరాలు వెల్లడి కోరారు.
– 2022 నుంచి 20 25 వరకు జరిగిన నగదు వాహన చోరీలు రికవరీ వివరాలు పూర్తిగా అందజేయాలని శ్రీనివాసులు కోరారు.
– ఉరవకొండ పరిధిలో నేరాల శాతం, ఎంత మేరకు నేరాలు తగ్గాయని లేక పెరిగాయా అని ఈ క్రమంలో నేర నియంత్రణ చర్యల్లో భాగంగా యాంటీ తెప్ప స్క్వాడ్ ఏర్పాటు సమాచారం తనకు అందజేయాలని అడిగారు. ఐదు అంశాల సమాచారం చట్టంలోని 6 (3 )సెక్షన్ కింద అనంతపురం జిల్లా ఎస్పీ గారిని- కోరిన సమాచారం డిజిపి కార్యాలయంలో లేనందున బదలి చేశారు. తిరిగి ఎస్పి అనంతపురం, ఉరవకొండ అర్బన్ సీఐ గారికి బదిలీ చేశారు.
– రాష్ట్ర డిజిపి మొదట జిల్లా ఎస్పీ వరకు నిర్ణీత సమయంలో అనగా 30 రోజుల్లో సమాచారం అందజేయాలని ఆదేశించారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాలను ఉరవకొండ అర్బన్ సీఐ బేఖాతర్ చేశారు. నేటికి 57 ఒక్క రోజులు గడుస్తోంది. దాదాపు రెండు నెలలు గడుస్తోంది. సహ చట్టానికి సిఐ తూట్లు తూట్లు పొడుస్తున్నారు. గడువు మీరిన సమాచారం ఉచితంగా అందజేయాలి. అలాగే ఆలస్య కారణాలు తెలియజేయాలి.
– గతంలో ఇచ్చిన దరఖాస్తు పై సైత%శీ%-నాలుగు నెలల 24 రోజులు గడుస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేదు.
– సమాచారం అందించటంలో జవాబుదారీతనం పారదర్శకత లోపించింది. పూర్తి జాప్యం నిర్లక్ష్యం కనిపిస్తోంది.
– ఇది ఇలా ఉంటే ఉరవకొండ ఆర్టిసి లో పనిచేస్తున్న ఆర్టీఈ రమణమ్మ అవినీతి అక్రమాల సమాచారం రీజనల్ మేనేజర్ అనంతపురం వారిని, కడప విజిలెన్స్ అధికారులను కోరినప్పటికీ ఉలుకు పలుకు లేకుండా పోయిందని సహదరకాస్తుదారుడు మాలపాటి శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు.
– సహ చట్టాన్ని తూట్లు పొడుస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని అమలుపరిచాల్సిన అధికారులు పోలీసులే అమలుపరిచకపోతే దరఖాస్తుదారులకు న్యాయం జరిగేదెలా?.

## నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీజేఆర్ పి జె ఆర్ ని సన్మానించిన గ్రామస్తులు

పామిడి, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
పామిడి మండలం అనుంపల్లి గ్రామం నందు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం మరియు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక పి జె ఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారిని గ్రామ ప్రజలు శాలువా పూలమాలలతో సన్మానించి డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించారు. పి జె ఆర్ మాట్లాడుతూ అనుంపల్లి గ్రామ ప్రజలు అందరూ పార్టీలకతీతంగా శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల కలిసి పోవాలని ఈ గ్రామం మాదిరే



ప్రతి గ్రామంలోనూ ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలని కోర-ుతున్నాను అన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు పాలాక్షి రెడ్డి, ఫణీంద్ర భూపతి, రామంజి, అశోక్, శివ, దిలీప్ రెడ్డి,షబ్బీర్, రాజేష్ గ్రామ ప్రజలు భక్తాది భక్తులు పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఆర్ ఎ రెన్యూవల్ పై చంద్రబాబుకు వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో అనేక రకాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రస్తుతం సేవలు ఆగిపోయే పరిస్థితి ఉందని స్థానిక మహిళలు, నాయకులు వినతి పత్రం అందజేయగా..అనంతపురం జిల్లాకు చెందిన సహచర ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి పత్రాన్ని అందజేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దీనికి చంద్రబాబు సానుకూలంగా స్పందించి,ఆర్డీటీ సేవలు



జిల్లాలో కొనసాగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# వైయస్సార్ ఎన్.ఆర్.ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి ఆస్ట్రేలియాలో ఘన స్వాగతం

శింగనమల, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్.ఆర్.ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ శ్రీ ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ గ్లోబల్ ఔట్‌రిచ్ కార్యక్రమాల్లో భాగంగా ఏప్రిల్ 30న సిడ్నీ నగరానికి చేరుకున్నారు.

విదేశీ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో చేరుకున్న ఆయనకు సిడ్నీ ఏర్పోర్ట్ లో ఆస్ట్రేలియా వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీ చింతలచేరు సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ప్రముఖ నాయకులు లంకెల రాజశేఖర్ రెడ్డి, యెళ్ల అమరనాథ్, గొల్లపల్లి చంద్రమౌళి రెడ్డి, కె.ఎల్. ఉమేశ్, మురారిచింతల పెద్దిరెడ్డి, వుమ్మడి మనోహర్, గాయం శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వరడి రాజేందర్, విజయ్, దేవశేఖర్ మరియు బొమ్మక శివా రెడ్డి ఆధ్వర్యంలో హృదయపూర్వకంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ "ప్రవాస వైఎస్సార్సీపీ కుటుంబం నుండి ఇలా ఘనమైన స్వాగతం పొందటం నాకు గర్వకారణం. పార్టీని ప్రపంచవ్యాప్తంగా బలోపేతం చేయడం నా బాధ్యత. ప్రతి ఒక్కరి మద్దతుతో 2029లో ప్రజల ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడమే మనందరి లక్ష్యం" అని అన్నారు.



ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరాల్లో
మే 2 %-% సిడ్నీ,మే 3 %-% మెల్బోర్న్,మే 4 %-% బ్రిస్బేన్ నగరాల్లో మద్దతుదారులతో సమావేశాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

## టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ లతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించిన ఏపీవో సావిత్రి

రాప్తాడు, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం రోజున ఏపీవో సావిత్రి టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్ తో ప్రత్యక్ష సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ పనులపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మండల వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ లోను సకాలంలో ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులను మంజూరు చేసి వారికి పని కార్డు పంపిణీ చేసే సకాలంలో ఉపాధి హామీ పని కల్పించాలని ఆమె అన్నారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లు పని కల్పిస్తున్న ప్రదేశాన్ని పూర్తిగా పరిశీలించాలని ఉపాధి హామీ కూలీలు పనికి వెళ్లిన ప్రదేశాలలో జరిగినటువంటి పనికి సంబంధించి ఫోటోలను ఉపాధి హామీ కార్యాలయానికి



వెంటనే ఫోటోలను పంపించేలా ఫీల్డ్ అసిస్టెంట్ చొరవ చూపాలని, ఉపాధి హామీ పనులు జరుగుతున్న సమ-యంలో టెక్నికల్ అసిస్టెంట్ పని జరిగే ప్రదేశాన్ని పరిశీలించి జరిగినటువంటి పనికి సంబంధించి కొలతలును సక్రమంగా తీసుకోవాలని ఉపాధి హామీ కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని చొరవ చూపాలని ఏపీవో సావిత్రి తెలియజేశారు

AP 4PG 01 05 2025 THURSDAY qxp_Layout 1 01-05-2025 05:49 AM Page 2



## వైసిపి ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా మంగా ప్రదీప్



కూడేరు, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక పరిధిలోని కలగళ్ల గ్రామానికి చెందిన మంగా ప్రదీప్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి సూచన మేరకు ఉరవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా మంగా ప్రదీప్ నియమితులయ్యారు. ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్నందుకు వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి మరియు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం




ఉరవకొండ, ఏప్రిల్ 30 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు బుధవారం రోజున రెడ్స్ వ్యవస్థాపకరాలు భానుజా ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై పెన్నోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అక్షయ తృతీయ సందర్భంగా అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు భానుజ సిబ్బంది అనిత జయమ్మ, బాలు, ఆలయ ఈవో రమేష్ బాబు, పోలీసులు, అంగన్వాడి సూపర్వైజర్ రబియా బేగం , సేక్షానపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ రా

## ఒకటి మే డే రోజున పాల్తూరులో మెగా నేత్ర శిబిరం




ఉరవకొండ, ఏప్రిల్ 30 ( అనంత ప్రభ )
మే ఒకటవ తేదీన పాల్తూరులో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సుశీల నేత్రాలయ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారని
సర్పంచ్ బ్యాలా రాణి తెలిపారు సీనియర్ వైసీపీ నాయకులు మాలింగ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ప్రజాభీష్టం మేరకు ఉచిత కంటే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మాలింగ, సుంకన్న రామకృష్ణ శ్రీనివాసులు తదితరులు తెలిపారు. అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని నాయకులు కోరారు

## పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజ



కూడేరు, ఏప్రిల్ 30 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని కూడేరు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా శివాలయం దగ్గర ఉన్న గోశాల వద్ద, అంతరగంగ రోడ్డు బాట వెంకటేశులు తోట దగ్గర కొత్తగా నిర్మాణం చేపడుతున్న పశువుల నీటి తొట్టెల నిర్మాణ భూమి పూజ కార్యక్రమనికి, డ్వామా పిడి సలీమ్ బాషా, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ, హాజరయ్యారు. తర్వాత కార్యక్రమంలో మహిళా రైతు వెంకటలక్ష్మి పొలం నందు చేపట్టిన పారం పాండు పనిని పిడి పర్యవేక్షించడం జరిగినది. కార్యక్రమంలో ఏపీడీ విజయ్ కుమార్, ఎంపీడీవోకుళ్ళాయి స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు బాట వెంకటేశులు, జయ ప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, సన్నిరప్పగారి నారాయణస్వామి, బొమ్మినేని చంద్ర గొల్లవెంకటేశులు యాదవ్, యడమల ధనుంజయ,స్టోర్ డీలర్ శివ , చిన్న ఈశ్వరయ్య, అంకె బీమన్న, శ్రీధర నాయుడు, కదిరెప్ప గారి వెంకటేశులు, పిశ్రీనివాసులు,ముత్యాలు, సంగప్ప,నారాయణ స్వామి వారు, ఉపాధి హామీ సిబ్బంది ఈసీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు అనిల్ కుమార్, కోమల, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్ కూడేరు రైతులు ప్రజలు పాల్గొన్నారు

## 33 తుంగభద్ర జలాశయ గేట్లు యుద్ధ ప్రాతిపదికన మార్చాలి -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్




ఉరవకొండ, ఏప్రిల్ 30 ( అనంత ప్రభ )
అనంతపురం జిల్లా స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ సిపిఐ జిల్లా కార్యాలయం నందు సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశంనకు కార్యవర్గ సభ్యులు కత్తి నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ గత సంవత్సరమే తుంగభద్ర జలాశయంలో 19వ గెట్ నీటిలో కొట్టుకొని పోయింది అదే రోజు 33 గేట్లు కాలం చెల్లినాయని తెలిసింది. జలాశయం నిర్మాణం జరిగినప్పటి నుండి క్రస్ గేట్లు మార్చలేదు,,గేట్లన్నీ తుప్పు పట్టినాయి. గేట్లకు కాలం చెల్లినాయని, గేట్లన్నీ పనికిరాని తెలిసిన తుంగభద్ర బోర్డు నిర్లక్ష్యం వహిస్తుంది. కన్నయ్య నాయుడు కూడా గేట్లను పూర్తిగా మార్చాలని నివేదిక కూడా ఇచ్చారు. కానీ ప్రస్తుతం ఒక గేటు మాత్రమే ఈ ఎడాది మార్చుతూ, 2026 కు తక్కిన గేట్లు మార్చలని నిర్ణయించడం సరైనది కాదు, జలాశయం పట్ల కేంద్రం నిర్లక్ష్యం వహిస్తున్నది. కావున తక్షణమే యుద్ధ ప్రాతిపాదికన తుంగభద్ర జలాశయాన్ని గేట్లు అన్ని మార్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతు, రైతు సంఘాలతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.. జిల్లా వ్యాప్తంగా కార్మికుల దినోత్సవ మే డే ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.. ఆర్టిటి సంస్థను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి మల్లికార్జున కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి సంజీవప్ప శ్రీరాములు రామకృష్ణ గోపాల్ కేశవరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు పద్మావతి లింగమయ్య రమణ రంగయ్య రాజేష్ నాగర్జున వీరభద్రస్వామి సంతోష్ కుమార్ కుల్లాయిస్వామి నాగరాజు పెద్దయ్య చిన్నప యాదవ్ వైఎల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గడేకల్లో బసవేశ్వర జయంతి వేడుకలు



ఉరవకొండ, ఏప్రిల్ 30 ( అనంత ప్రభ )
విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో వీరశైవ లింగాయతలు ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.బసవ జయంతి వేడుకలో భాగంగా ఉదయం బావి నుండి మేళ వాయిద్యాలు మధ్య గంగిని తీసుకుని వచ్చి,రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు,గ్రామ ప్రజలకు వీరశైవ లింగాయతులు ఆధ్వర్యంలో అన్నప్రసాదములు పెట్టించడం జరిగింది.సాయంత్రం బసవేశ్వర చిత్రపటాన్ని ఎద్దుల బండి పై అలంకరించి గ్రామపురవీధులలో ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో వీరశైవ లింగాయతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాయత్ ధర్మస్థాపకుడు బసవేశ్వరుడు : ఎంపీ మల్లికార్జున



ఉరవకొండ, ఏప్రిల్ 30 ( అనంత ప్రభ )
వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు బుధవారం తహసిల్దార్ నయాజ్ అహ్మద్, డిప్యూటీ తహసిల్దార్ నరేష్ ఆధ్వర్యంలో లింగాయత్ ధర్మస్థాపకుడు, సాంఘిక విప్లవకారుడు, విశ్వ గురు మహాత్మ బసవేశ్వర స్వామి 894 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత, లింగాయత్ యువ నాయకుడు ఎంపీ మల్లికార్జున, రిటైర్డ్ ఎంపీహెచ్ఈఓ హాజీ పట్టా కాజా పీరా, సామాజిక కార్యకర్త బెంజిమెన్, మీసేవ నిర్వాహకులు శ్రీనాథ్ గౌడ్, మండల సర్వే మంజుల, జనసేన మండల కన్వీనర్ కేశవ్ వీఆర్వో భరత్ హాజరయ్యారు. ముందుగా విశ్వ గురు బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... మనుషులందరూ ఒకటేనని స్త్రీ పురుషుల భేదం లేదని భక్తికన్నా సత్ప్రవర్తనే ముఖ్యమని వీరశైవ సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన సాంఘిక విప్లవకారుడు బసవేశ్వరుడు. ఈనను బసవన్న, బసవుడు,విశ్వగురు, మహాత్మ, అని పిలుస్తారు. కుల వ్యవస్థను వర్ణ భేదాలను లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది ఆయన. బసవేశ్వరుడి బోధనలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు









## వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా
మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

..............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము
కావాల్సిన పదార్థాలు
పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా
పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................
కివీ ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా
కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.





## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

పీచు ఆహారం
ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్జి
వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.